క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత



నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లికి చెందిన అయిలవేణి గణేశ్ అనే కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా శనివారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ సతీమణి మనాలిఠాకూర్ గ్రామానికి వెళ్లి మృతుడి భార్య మౌనికను పరామర్శించి రూ.లక్ష నగదు అందజేశారు. మనాలిఠాకూర్ మాట్లాడుతూ పార్టీ కోసం, అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన గణేశ్ మరణం బాధాకరమన్నారు. ప్రతీ పార్టీ కార్యకర్తకు ఎమ్మెల్యే అండగా ఉంటారని ఆమె హామీ ఇచ్చారు.

శ్రీరాముని మహాకలశ శోభాయాత్ర



గోదావరిఖనిటౌన్: నగరంలోని శ్రీకోదండ రామాలయం నుంచి హనుమాన్‌నగర్‌లోని హనుమాన్ ఆలయం వరకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాముని మహాకలశ శోభాయాత్ర నిర్వహించారు. ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి మధుసూదనాచార్యులు కలశపూజ నిర్వహించారు. మచ్చ విశ్వాస్, గుర్రాల శ్రీధర్, పిల్లి రవి, పాత్రికేయులు పూదరి కుమార్, బైరం సతీశ్, పంచిల్ల శ్యాంసుందర్, గడ్డం శ్యాంకుమార్‌గౌడ్, మామిడి సత్యం, నిట్టూరి జీవన్‌బాబు, అయోధ్య రవి, పైడిపెల్లి రామ్మూర్తి, కొండపర్తి లింగన్న, విశ్వాస్ రూపేంద్రమ్, కోమళ్ల మహేశ్ పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

జూలపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వేణుగోపాలరావు తెలిపారు.

గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

పాలకుర్తి: మండలంలోని కన్నాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శనివారం ప్రారంభించారు. పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షల డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు కాగా గతేడాది పనులు ప్రారంభించారు. పనులు పూర్తి కావడంతో సర్పంచ్ మల్క చంద్రకళ-రామస్వామి దంపతులతో పాటు జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించారు. డీఈ శంకరయ్య, ఎంపీడీవో లలిత, ఎంపీవో షబ్బీర్‌పాషా, ఉపసర్పంచ్ పుట్ట రంజిత్, జీడీనగర్ సర్పంచ్ సూర సమ్మయ్య, కార్యదర్శి రవి పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎంపీ టికెట్‌కు శంకర్‌లాల్ దరఖాస్తు

మంథని: మంథనికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు తగరం శంకర్‌లాల్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని శనివారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు దరఖాస్తు అందించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మంథని నుంచి పలువురు నాయకులు పాల్గొన్నారు. కాగా అన్ని అర్హతలు ఉన్న తనకు విద్యార్థి దశ నుంచి రాజకీయ అవగాహన ఉందని, అంబేడ్కర్ యువజన సంఘాల ఉద్యమంతో పాటు అన్ని కుల సంఘాలతో సంబంధాలు ఉన్నాయని దరఖాస్తులో పేర్కొన్నారు.

పాత పెన్షన్ అమలు కోసం నిరసన బాట

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ (ఎస్‌సీఆర్‌ఎంయూ) ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానం అమలుపై నాలుగు రోజులు రిలే దీక్షలు చేపట్టనున్నట్లు రామగుండం బ్రాంచి యూనియన్ ప్రతినిధి మెట్ట రామారావు శనివారం తెలిపారు. దీక్షలకు ఏఐఆర్‌ఎఫ్ ఫైనాన్షియల్ కార్యదర్శి, మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్.శంకర్‌రావు, డివిజనల్ కార్యదర్శి పిల్లలమర్రి రవీందర్ హాజరై సంఘీభావం ప్రకటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు

- యువతకు కౌన్సెలింగ్ చేసిన ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు



మాట్లాడుతున్న ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు

కోల్‌సిటీ: మత్తు పదార్థాల వినియోగంతో యువత జీవితాలు చిత్తు అవుతున్నాయని, వాటికి యువత దూరంగా ఉండి ఉజ్వలమైన భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు సూచించారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం 'గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన'పై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత, కార్మికులను గుర్తించి వారికి ఏసీపీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ యువకులు గంజాయి, ఇతర మత్తు మదార్థాలు సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. నిషేధిత గంజాయి, మత్తు పదార్థాలు అమ్మడం, వినియోగించడం, సరఫరా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీయాక్ట్ నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ సీఐలు ప్రమోద్‌రావు, ప్రసాద్‌రావు, ఎస్సై సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

కోల్‌సిటీ: ఆడపిల్ల పెళ్లి సందర్భంలో నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవద్దనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రూ.లక్షతోపాటు తులం బంగారం అందజేస్తామని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా 202 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసిన ఆయన స్వయంగా లబ్ధిదారులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో రామగుండం, పాలకుర్తి తహసీల్దార్లతోపాటు కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

కాలనీలకు చెందిన లబ్ధిదారులకు..

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ న్యూపీకే రామయ్యకాలనీ, ఇందిరమ్మ కాలనీలకు చెందిన పరుపుల సునాని, రేవతి దీప్, షేక్ మెహరజ్ కుటుంబాలకు శనివారం కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అందజేశారు. ఎమ్మెల్యేకు, తహసీల్దార్ కుమారస్వామికి సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

అవినీతిరహిత పాలన అందిస్తాం



దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తామని, ప్రజలకు నీతివంతమైన పాలన అందిస్తామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం నిట్టూరు, నిమ్మనపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్‌తో కలిసి ఆయన మాట్లాడారు. అర్హులందరికీ ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేకుండానే పథకాలు వర్తింపజేస్తామన్నారు. దశలవారీగా ఆరుగ్యారంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. నాయకులు రాజయ్య, రిషిత, రాజేందర్, సంపత్‌రావు, నారాయణ, ప్రదీప్, ఆంజనేయరావు, సుధాకర్‌రెడ్డి, అంజి, శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, కుమార్, శ్రావణ్, రమేశ్, సంపత్‌రెడ్డి, శ్రీకాంత్, మహేందర్, విఠల్ పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. శనివారం పట్టణంలోని ఒకటో వార్డులో ప్రజాపాలన అన్ని రంగాల్లో మహిళలు రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీ పథకాల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని, 4నెలలకు ఒకసారి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తుందని తెలిపారు. తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్ మమత, నాయకులు దుగ్యాల సంతోష్‌రావు, శేఖర్, బిరుదు కృష్ణ, అంతటి అన్నయ్యగౌడ్, కుమార్ కిషోర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పెద్దపల్లిరూరల్: పట్టణం, మండలంలోని పలు గ్రామాలకు చెందిన 80మంది లబ్ధిదారులకు రూ.80లక్షల విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విజయరమణారావు శనివారం పంపిణీ చేశారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, ఆర్‌ఐలు నవీన్‌రావు, సతీశ్ పాల్గొన్నారు.

భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి



యంత్రాలను ప్రారంభిస్తున్న జీఎం సుధాకర్‌రావు

గోదావరిఖని: యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్‌రావు సూచించారు. శనివారం ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1లో బీఈఎంఎల్ కంపెనీకి చెందిన 60టన్నుల సామర్థ్యం గల రూ.2కోట్ల 80లక్షల విలువగల 5 నూతన డంపర్ యంత్రాలు, రూ.40లక్షల విలువ చేసే నూతన డీజిల్ బోజార్‌ను ప్రారంభించారు. నూతన యంత్రాలను కొనుగోలు కోసం అనుమతి మంజూరు చేసిన సంస్థ డైరెక్టర్లకు, సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఏరియా ఇంజనీర్ పీ.ఎలీషా, ప్రాజెక్టు అధికారి ఎన్.రాధాకృష్ణ, ప్రాజెక్టు ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, బేస్ వర్క్‌షాప్ ఇన్‌చార్జి జీవీ.సత్యనారాయణ, ఇన్‌చార్జి మేనేజర్ కోటయ్య పాల్గొన్నారు.

నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయాలి



శుభాకాంక్షలు తెలుపుతున్న కొత్త కాపు లక్ష్మారెడ్డి

గోదావరిఖని: సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నూతన బొగ్గుగనులు ఏర్పాటు చేయాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి కొత్త కాపు లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నూతన సీఅండ్‌ఎండీగా బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారించాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నియామకాలను నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఅండ్‌ఎండీని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి టీఎస్ పవన్ కుమార్, కార్యదర్శి మాధవనాయక్, మండ రమకాంత్, పులి రాజారెడ్డి, చవ్వ మహేశ్‌కుమార్, వై.సారంగపాణి, అప్పాని శ్రీనివాస్, తాండ్ర మొగిళి పాల్గొన్నారు.

క్రీడలు క్రమశిక్షణ, ఐక్యతను పెంచుతాయి



మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

కోల్‌సిటీ/గోదావరిఖనిటౌన్: క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణతోపాటు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని సింగరేణి సంస్థ ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శనివారం ఆపిల్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జీఎం స్పోర్ట్స్‌డే వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు ఆకట్టుకున్నాయి. స్కూల్ నిర్వాహకురాలు గాలి సునీత, కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధి దయానంద్ గాంధీ, మగువ ట్రెజరర్ శశికళ, స్కూల్ డైరెక్టర్ గిరిధర్ మురారీ, అనిత, అరుణ, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

న్యాయసేవలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి అర్జున్

పెద్దపల్లిరూరల్: సమాజంలోని ప్రతిపౌరుడు న్యాయసేవలపై కనీస అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి అర్జున్ అన్నారు. పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి శంకర్, శ్రీధర్, రమేశ్, శ్రీనివాస్, పంగ శంకర్, అడిషనల్ డీఆర్‌డీవో సునీత, ఎస్సై మల్లేశ్, విండో డైరెక్టర్ మేకల కుమార్, సంపత్‌రావు, నరేశ్, హనుమాన్‌సింగ్, సతీశ్ తదితరులు ఉన్నారు.

అధికారుల సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్న అధికారుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి అధికారుల సంఘం నాయకులు కోరారు. శనివారం సీఅండ్‌ఎండీ బలరాం నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపి అనంతరం వినతిపత్రం అందజేశారు. ల్యాప్‌టాప్ కొనుగోలుకు హామీ ఇవ్వాలని, అధికారుల పిల్లలకు ఐఐటీ, ఐఐఎం ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించాలని, రిటైర్డ్ అధికారులకు లాభాల వాటా చెల్లింపులు, ఇతర సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏరియా ప్రెసిడెంట్‌లు విజయ్ భాస్కర్‌రెడ్డి, పానుగోటి శ్రీనివాస్, సంపత్, పూర్ణచందర్, జక్కారెడ్డి, మూర్తి, మోహన్, నర్సింహులు, రామరెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

ఐడీసీ మాజీ చైర్మన్‌కు మాతృవియోగం



కమల (ఫైల్)

కాల్వశ్రీరాంపూర్: ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి మాతృమూర్తి కమల(85) అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఆసుపత్రిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి ఐదుగురు కుమారులు, కూతురు ఉన్నారు. ఆదివారం కరీంనగర్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కమల మృతిపై సాక్షి మీడియా సంస్థల ఏడీవీటీ డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డి, ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, గంగారం సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, న్యాయవాది కూస సతీశ్ సంతాపం తెలిపారు.

నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజకుమార్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్‌కృష్ణయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించేలా చొరవ తీసుకోవాలని ఎంపీ కృష్ణయ్యను కోరారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కుమార్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

12న ఇంటర్వ్యూలు

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని బస్తీ, పల్లెదవాఖానల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేసేందుకు 12న డీఎంహెచ్‌వో ఆఫీసులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరు కావాలనుకునే వారు అన్ని ఒరిజినల్, జిరాక్సు సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

అనారోగ్యంతో పూజారి మృతి

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ శివాలయం వ్యవస్థాపకుడు, అర్చక పూజారి నాగయ్య(75) అనారోగ్యంతో శనివారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సొంతంగా శివాలయాన్ని నిర్మించి వార్షికోత్సవాలు, శివరాత్రి ఉత్సవాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించే పూజారి మృతితో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

లయన్స్‌క్లబ్ చేయూత

పెద్దపల్లిరూరల్: మండలంలోని తుర్కలమద్దికుంటకు చెందిన ఈదునూరి దుర్గయ్య, అరుణ, శ్రీనివాస్ ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయింది. లయన్స్‌క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో శనివారం క్లబ్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు, రాంచంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి, రాజయ్య, నరేందర్ రూ.11వేల నగదు, 50కిలోల బియ్యం అందజేశారు.

ప్రభుత్వ విప్‌పై ఆరోపణలు చేస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు

ధర్మారం: ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌పై ఆన్‌లైన్ పేపర్ ద్వారా భూకబ్జాదారుడని అసత్యపు ఆరోపణలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలంగాణం అనే ఆన్‌లైన్ పేపర్‌లో స్థానిక బీఆర్‌ఎస్ నాయకుడు మాధవరావు ప్రభుత్వ విప్‌ను కించపరిచేలా కథనాలు రాస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నాడని కాంగ్రెస్ ధర్మారం నాయకులు ఎస్సై సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. నాయకులు జంగ మహేందర్‌యాదవ్, ఓరం చిరంజీవి, కంసాని ఎల్లయ్య, గంధం మహిపాల్, ఎండీ అష్యు, ఈదుల శ్రీనివాస్ ఉన్నారు.

వ్యాపారి కుటుంబానికి పరామర్శ

ధర్మారం: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఎలగందుల రాజేశం అనారోగ్యంతో మరణించారు. కాగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ శనివారం సాయంత్రం రాజేశం కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు కాడె సూర్యనారాయణ, కొత్త నర్సింహం, లావుడ్య రూప్లానాయక్, పాలకుర్తి రాజేశంగౌడ్, దేవి జనార్దన్, రాజేశం, తిరుపతి, స్వామి, ఎండీ అష్యు ఉన్నారు.

వివేక్‌కు సన్మానం

చెన్నూరు ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారి మండల కేంద్రానికి వచ్చిన వివేక్‌ను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.


ఉపాధి పనుల ప్రదేశాలను గుర్తించాలి

ఓదెల: ఉపాధి పనుల ప్రదేశాలను ఫీల్డ్ అసిస్టెంట్లు గుర్తించాలని ఎంపీడీవో జి.సత్తయ్య సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ 2022-23కు చెందిన ఉపాధి పనుల సోషల్ ఆడిట్ జరుగుతున్నందున రికార్డులను కార్యాలయంలో ఇవ్వాలన్నారు. పనుల ప్రదేశాలను పూర్తిగా గుర్తించి వివరాలను సేకరించిన తర్వాత నెల చివరన ప్రజావేదిక జరుగుతుందని తెలిపారు.

అయోధ్య కరసేవకులకు సన్మానం

ధర్మారం: మండలంలోని గోపాల్‌రావుపేటకు చెందిన అయోధ్య కరసేవకులను శనివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అయోధ్యలోని పూజిత అక్షింతలు గ్రామస్తులకు అందించారు. కరసేవలో పాల్గొన్న చింతల జగన్మోహన్‌రెడ్డి, బద్దం లింగారెడ్డిని సర్పంచు జనగామ అంజయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఉపసర్పంచు సంకసాని సతీశ్‌రెడ్డి, రిటైర్డు టీచర్ లింగాల ఆనందరావు, మాజీ సర్పంచు ధనకంటి స్వామి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్, కొమురయ్య యాదవ్, భరత్ స్వామి, తిరుపతిరెడ్డి, నాగిరెడ్డి, మహేశ్, పంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు అందజేత



రామగుండం: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1980-85లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆ స్కూల్‌లోని 400 మంది విద్యార్థులకు శనివారం స్టీల్ ప్లేట్లు అందజేశారు. హైస్కూల్ హెచ్‌ఎం అజ్మీరా శారద మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చేయూత అందించడం వారి గొప్ప మనసుకు నిదర్శనమన్నారు. పూర్వ విద్యార్థులు ముప్పిడి శ్రీనివాస్ (కరీంనగర్), అనుమాస సత్యనారాయణ (వరంగల్), పులుసు రాములు(కరీంనగర్), మోదుంపల్లి రామస్వామి పాల్గొన్నారు.

రేపు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను 8న సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ జాహెద్‌పాషా తెలిపారు.

ముసాయిదా ఓటరు జాబితా విడుదల

మంథని: మంథని నియోజకవర్గ ముసాయిదా ఓటరు జాబితాను ఆర్డీవో హనుమా నాయక్ శనివారం విడుదల చేశారు. నియోజకవర్గంలోని 10 మండలాల తహసీల్దార్లు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో ఆర్డీవో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలో 10-11-2023 నాటి తుది ఓటరు జాబితా ప్రకారం 2,36,442 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,19,716 మంది మహిళలు ,1,16,707 మంది పురుషులు, అలాగే 19 మంది ఇతరులు నమోదయ్యారు. ముసాయిదా ఓటరు జాబితాలో 2,38,155 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు. ఇందులో 1,20,703 మంది మహిళలు, 1,17,434 మంది పురుషులు, 18మంది ట్రాన్స్‌జెండర్లు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈనెల 22వరకు అర్హులైనవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



రామగుండం: ఊరేగింపులో జెడ్పీటీసీ సంధ్యారాణి

రామగుండం: స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్, పెద్దంపేట తదితర గ్రామాల్లో కూడా పంపిణీ చేశారు. పంపిణీలో పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణితో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలో అయోధ్య శ్రీరాముని అక్షింతల ఊరేగింపు నిర్వహించారు.

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ అన్నపూర్ణకాలనీలో అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికీ రాముని అక్షింతలు పంపిణీ చేశారు. బీజేపీ మల్యాపూర్ మండల మాజీ అధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్‌కుమార్, శ్రీకాంత్, వెంకటేశ్, సాయి, రవి, నరేశ్, సంపత్, ప్రశాంత్, నవీన్ పాల్గొన్నారు.

ప్రజాపాలనతో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



రామగిరి: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ దేవక్క

రామగిరి: ప్రజాపాలనతో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎంపీపీ ఆరెల్లి దేవక్క అన్నారు. శనివారం మండలంలోని నవాబ్‌పేట, పెద్దంపేట్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. కాగా శనివారంతో ప్రజాపాలన దరఖాస్తుల ప్రకియ పూర్తయింది. పెద్దంపేట్‌లో 546, నవాబ్‌పేటలో 309 దరఖాస్తులు వచ్చాయి.

నారాయణపల్లిలో..

ఎలిగేడు: మండలంలోని నారాయణపల్లిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

ఓదెల మండలంలో..

ఓదెల: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఓదెల ఎంపీడీవో, తహసీల్దార్ సత్తయ్య, యాకన్న పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఇందుర్తి గ్రామంలో గ్రామసభ జరిగింది. గ్రామానికి చెందిన ప్రజలు దరఖాస్తులు సమర్పించారు.

మోదీ పథకాలు ప్రపంచంలోనే నంబర్‌వన్

ఓదెల: పీఎం నరేంద్రమోదీ పథకాలు ప్రపంచంలోనే నంబర్‌వన్ అని మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాలారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మడక, లంబాడితండా గ్రామాల్లో వికసిత భరత్ సంకల్పయాత్రలో భాగంగా ప్రచారయాత్ర రథంలోని ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా వీడియోను తిలకించారు. నోడల్ ఆఫీసర్ సురేందర్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సతీశ్, బీజేవైఎం జిల్లా నాయకులు కొండపాక నర్సింహచారి, ఆరోగ్యమిత్ర శైలజ, నాయకులు నోముల వెంకటరెడ్డి, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న బృందం

సుల్తానాబాద్: యువకులు మధ్య వయసు వారు ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని జన జాగృతి వేదిక కళాజాత గడ్డం రమేశ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పద్మపాని లింకు, వర్కర్ శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్ వినతికి జీఎం స్పందన



తారు రోడ్డుపై వైట్‌లైన్ పనుల్లో సిబ్బంది

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య తారు రోడ్డుపై పనుల నిమిత్తమై ఇటీవల సమర్పించిన వినతి పత్రానికి సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ స్పందించారు. సుందిళ్ల-ముస్త్యాల ప్రధాన రహదారి తారు రోడ్డు మధ్యలో వైట్‌లైన్ పనులను శనివారం ప్రారంభించారు. నూతన తారు రోడ్డుకు స్పీడ్ బ్రేకర్ రేడియం పనులు, రోడ్డుకు ఇరువైపులా మట్టి కొట్టించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య, గ్రామ ప్రజలు జీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.